నవభూమి
హైదరాబాద్
22 జూన్ ,2025 ఆదివారం|పేజీలు:12
www.epaper.navabhoomi.in



# భూభారతి చట్టం అమలు

## దశాబ్దకాలం భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

- ◆ రాష్ట్రంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు
- ◆ మూడు విడతల్లో 10వేల రెవెన్యూ సదస్సులు, 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ
- ◆ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 21:హైదరాబాద్:** దశాబ్దకాలం పాటు బి.ఆర్.ఎస్ పాలనలో విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్వరాష్ట్రంలో ఏళ్ల తరబడి తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని రెవెన్యూ వ్యవస్థలో భూ భారతికి ముందు భూ భారతి తర్వాత స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో మంత్రిగారు శనివారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూఆనాటి ప్రభుత్వం ఎంతో గొప్పగా 2020లో తీసుకువచ్చిన ఆర్వోఆర్ చట్టాన్ని తిరగరాసి పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రైతులు కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. పదేళ్లలో రైతులు పడ్డ కష్టాలు బాధలు వారు ఏవిధమైన సమస్యలను ఎదుర్కొన్నారో చెప్పడానికి ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మూడు దశల్లో దాదాపు 10లక్షలకు పైగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయన్నారు. ఏప్రిల్ 14వ తేదీన భూభారతి చట్టాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం జరిగిందని ఆరోజు నుంచే రెవెన్యూ వ్యవస్థలో నూతన శకం ప్రారంభమైందన్నారు. ఈ చట్టాన్ని దశల వారీగా అమలులోకి తీసుకురావడం జరిగిందని మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు , తర్వాత రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు రాగా సాదాబైనామాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించామని ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ఇందులో 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61వేలు, వరంగల్ 54 వేలు, జయశంకర్ భూపాలపల్లి 48వేలు, నల్గొండ 42 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను ఇవ్వడం జరిగిందని ఎమ్మార్వో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని తెలిపారు. స్వీకరించిన వాటికి రశీదులను అందజేయడం జరిగిందన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

# ఖబడ్దార్ హన్మంత్ రెడ్డి

- ■ హైడ్రా పేరుతో వసూళ్లు చేసే, నీవు, ఎమ్మెల్యే మీద మాట్లాడే అర్హత లేదు
- ■ ఓటమి పాలైనా నీకు- భిక్ష పెట్టింది టీఆర్ఎస్
- ■ నీ వసూళ్లపై నిజాంపేట్‌లో ఏ బిల్డర్‌ను అడిగితే చెబుతారు
- ■ 3సార్లు ఓడిపోయిన నీవు ప్రజాక్షేత్రంలోనీకు ప్రజలే గుణపాఠం చెబుతారు
- ■ బాచ్ పల్లి, మల్లంపేట్ సాయినగర్ , భౌరంపేట్‌లో దొంగ పట్టాలు అమ్మితే టిడిపి వెలేసింది మర్చిపోయావా హన్మంత్ రెడ్డి,
- ■ హైడ్రా పేరుతో భయపెట్టి వసూళ్లు చేసి, సంచులు మోసే నీకు గుణపాఠం తప్పదు
- ■ అక్రమాలపై జైలుకు పోవడం ఖాయం: బీఆర్ఎస్ నేతల మండిపాటు

11

**కుత్బుల్లాపూర్ - జూన్ 21:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన, హ్యాట్రిక్ ఎమ్మెల్యే, మా నాయకులు కెపి.వివేకానంద్ ని అనే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు.నిన్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పై కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు హన్మంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఈరోజు చింతల్ లోనిఎమ్మెల్యేకార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర



## తెలంగాణ విద్యుత్ రంగం

# దేశానికి దిక్సూచి

- ◆ భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి
- ◆ ప్రభుత్వం, విద్యుత్ సిబ్బంది ఒక ఆదర్శ కుటుంబం
- ◆ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు శాతం డిఎ పెంపు
- ◆ 71,417 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం
- ◆ పెంచిన డిఎ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి
- ◆ డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 21:**విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు డి ఎ ప్రకటించి ప్రసంగించారు.

ఉద్యోగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 1.944 శాతానికి పెంచి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మనసుతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలోని 71,417 ఇది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ పెంచిన డిఎ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్ల తోపాటు ఆర్టిజన్స్ కు వర్తిస్తుందని అన్నారు. గతంలో 14.074% గా ఉన్న %ణూ% ను 16.018% శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పెంచిన డిఎ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. పెంచిన డీఎతో విద్యుత్ సంస్థపై ప్రతి నెల 11.193 కోట్ల రూపాయల భారం పడుతుందని తెలిపారు. అయినా ఉద్యోగుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో పోటీ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అనివార్యం అయ్యింది అన్నారు. గత ప్రభుత్వ కాలంలో 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల పీక్ డిమాండ్ రాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చింది, గత ప్రభుత్వ కాలంతో పోలిస్తే అదనంగా 2000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఓ కుటుంబం మాదిరిగా శ్రమించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యుత్ డిమాండ్ తీవ్రంగా పెరగనుంది రాష్ట్రంలో 2029-30 నాటికి 26,299 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది, 2034-35 నాటికి 33, 773 మెగావాట్ల డిమాండ్ ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నివేదిక ఇచ్చిందని వివరించారు. భవిష్యత్తు డిమాండ్ కు పెట్టిపు విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటినుంచే రాష్ట్ర ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025 తీసుకువచ్చి

2029-30 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఒక ఆదర్శ కుటుంబం అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. కార్యక్రమంలో ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రత్నాకర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు శివాజీ, 1104 యూనియన్ నేత సాయిబాబా, 327 యూనియన్ నాయకులు శ్రీధర్ , పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకుడు బేసిరెడ్డి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకుడు శ్యామ్ మనోహర్, 1535 యూనియన్ నాయకులు వజీర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు సత్యనారాయణ, టి ఆర్ వి కే ఎస్ యూనియన్ నాయకులు కరెంటు రావుతదితరులు పాల్గొన్నారు.

# దైనందిక జీవితంలో యోగాను అలవర్చుకోవాలి: ఎమ్మెల్యే వివేక్



కుత్బుల్లాపూర్ – జూన్ 21:(నవభూమి ప్రతినిధి)షాపూర్ నగర్ లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు.ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఈరోజు 129 – సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎంజాయ్ గార్డెన్స్ నందు శివశక్తి యోగా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యోగాసనాల ద్వారా శారీరక ఉల్లాసం తో పాటు మనసు, ఆలోచన విధానం దృఢంగా మారుతాయని, ప్రతి ఒక్కరూ దైనందిక జీవనంలో యోగాను అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శివశక్తి యోగా కేంద్రం ఆచార్యులు మల్లేష్, పూర్ణ, విజయ్, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, హేమలత సురేష్ రెడ్డి, మహమ్మద్ రషీదా రఫీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయదుర్గా అమ్మ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### బిఆర్ఎస్ పార్టీవిప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







కుత్బుల్లాపూర్ – జూన్ 21:(నవభూమి ప్రతినిధి)సుభాష్ నగర్ డివిజన్ సూరారం మార్కెట్ రోడ్ లోని శ్రీ విజయ దుర్గా సమేత బంగారు మైసమ్మ దేవాలయం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యేకెపి.వివేకానంద్ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శక్తి స్వరూపిణి అయిన విజయదుర్గ అమ్మవారిని కొలవడం ద్వారా చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరుతుందని అన్నారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు హేమలత సురేష్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఆఫీసర్ ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, దేవాలయ చైర్మన్ వెంకటస్వామి మరియు ఆలయ కమిటీ సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్, పందిరి యాదగిరి, గుబ్బాల లక్ష్మీనారాయణ, తారా సింగ్, కావలి రవి, వేణు ముదిరాజ్, గట్టు అశోక్, చెక్క సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య మాత్రమే మన జీవితాన్ని మార్చగలదు

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్
- దివంగత పాండు ముదిరాజ్ పదవ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమంపాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**కూకట్‌పల్లి, జూన్ 21నవభూమి ప్రతినిధి :** విద్య మాత్రమే మన జీవితాన్ని మార్చగలదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, దివంగత కాంగ్రెస్ నాయకుడు పాండు ముదిరాజ్ గారి పదవ వర్ధంతిని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఫతేనగర్ హలోనీ భగత్ సింగ్ పార్కులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని పిల్లలకు సూచించారు. విద్యార్థులకు పుస్తకాలతో పాటు ఉపయోగపడే శిక్షణా సూచనలు కూడా ఇచ్చారు. అంతకుముందు దివంగత పాండు ముదిరాజ్ గారి స్మృతిని నెమర వేసుకుంటూ అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని తెలంగాణ ప్రగతి సేవా సంస్థ తరఫున విజయవంతంగా నిర్వహించారు. ఈ







కార్యక్రమంలో లక్ష్మయ్య, సూరజ్ తివారి, కె.రాజు, కె.రమేష్, నార్సింగ్ రావు, కిట్టు, మధు, ప్రకాష్ ముదిరాజ్, అస్లాం, శివ చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్‌లో ఉత్సాహంగా

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన యూనివర్సిటీ ఉపకులాపతి కిషన్ కుమార్ రెడ్డి
- విశ్వవిద్యాలయ నేషనల్ సర్వీస్ స్కీమ్ విభాగం ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో యోగా వేడుకలు
- జూన్ 2 ని జీవశక్తిని సూచించే రోజుగా పరిగణిస్తారు
- యోగ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అధ్యాపకులు

**కూకట్‌పల్లి, జూన్ 21 నవభూమి ప్రతినిధి :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూహెచ్)లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ నేషనల్ సర్వీస్ స్కీమ్ విభాగం ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్. శోభా రాణి స్వాగత ప్రసంగంతో ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్ జి. వెంకట నరసింహా రెడ్డి (ప్రిన్సిపాల్, యూసీఈఎస్‌టిహెచ్), ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు (రిజిస్ట్రార్), ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి (రెక్టర్) యోగా ప్రాముఖ్యతపై విలువైన ప్రసంగాలు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ గౌరవ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...జూన్ 21 ఉత్తర గోళార్ధంలో సంవత్సరంలోని పొడవైన రోజు కావడం వల్ల దీనిని ప్రకాశాన్ని, జీవశక్తిని సూచించే రోజుగా పరిగణిస్తారు. అందుకే ఈ రోజున






యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. యోగా శారీరక ఆరోగ్యంతో పాటు భావోద్వేగ నియంత్రణ, మానసిక శాంతికి ఉపయుక్తమైంది. విద్యార్థులు చదువుల ఒత్తిడిని అధిగమించేందుకు యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. తరువాత వివేకానంద యోగా అనుసంధాన సంస్థ నుండి వచ్చిన సర్టిఫైడ్ ఇన్‌స్ట్రక్టర్ శ్రీమతి పద్మజా సోమరౌతు నేతృత్వంలో ఒక గంటపాటు యోగా సెషన్ నిర్వహించారు. ఇందులో పలు ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన పద్ధతులు ప్రదర్శించబడ్డాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రొఫెసర్ శోభా రాణి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల్లో ఆరోగ్యపరమైన, మానసిక శ్రేయస్సుతో కూడిన జీవనవిధానాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## పదవుల కోసం కాకుండా ప్రజల కోసం తన జీవితాన్ని అంకితమిచ్చిన అసామాన్యుడు ఆచార్య జయశంకర్ : బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే





**కుత్బుల్లాపూర్ – జూన్ 21:(నవభూమి ప్రతినిధి)**ఆచార్య జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు 125 గాజుల రామారం డివిజన్ మల్లారెడ్డి కాలనీ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ సమస్యకు ఒకే ఒక పరిష్కారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అని నమ్మి ప్రజలను చైతన్యపరిచిన మహోన్నత నాయకులు ఆచార్య జయశంకర్ అని అన్నారు. అనంతరం సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కస్తూరి బాల్ రాజ్ ను శాలువాతో సత్కరించగా, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, కస్తూరి బాల్ రాజ్ కి వారి తండ్రి కస్తూరి రాజమౌళి జ్ఞాపకార్థం రూపొందించిన చిత్ర పటాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా



బహుకరింపచేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, ఆంజనేయులు, సమ్మయ్య యాదవ్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, రాములు గౌడ్, ఆసిఫ్, ప్రసాద్, జునైద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యాతదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం.. ఆనందం

### గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్

### శామీర్‌పేట గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో యోగా వేడుకలు





**శామీర్‌పేట, జూన్ 21 (నవభూమి ప్రతినిధి) :** యోగాతో ఆరోగ్యం.. ఆనందం కలుగుతుందని విద్యార్థులు, అధ్యాపకులు ప్రతి రోజు యోగా చేసి వారి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ అన్నారు. శనివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట శామీర్‌పేటలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ యోగ ఆవశ్యకతల గురించి తెలియజేశారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ తరపున ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు యోగ చేశారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అనిత విద్యార్థులకు యోగ ఆసనాలను వేయించారు. ఎన్సీసీ కోఆర్డినేటర్ శిల్ప రాథోడ్ ఆధ్వర్యంలో ఎన్సీసీ విద్యార్థులు వారి వారి ఆసనాలతో అందరినీ ఆకట్టుకున్నారు. యోగా దినోత్సవం పురస్కరించుకొని అందరూ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అకాడామిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి, కల్చరల్ కోఆర్డినేటర్స్ ధనవేణి, అమ్ తుల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కూన శ్రీశైలం గౌడ్‌కు ఇస్కాన్ ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - జూన్ 21(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ గారిలి నివాసం వద్ద ఇస్కాన్ దేవస్థాన సభ్యులు ఆహ్వానన్నీ అందజేశారు. ఈ నెల 27న నిర్వహించే శ్రీ జగన్నాథ్ రథయాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొనవలసిందిగా కోరారు.
ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి ఆహ్వానాన్ని స్వీకరించారుఈ కార్యక్రమంలో ఇస్కాన్దేవస్థానసభ్యులు,నిర్వహకులు విద్యాకల్పన గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇది కేడీల.. బేడీల రాజ్యం: హరీశ

**జిన్నారం-నవభూమి:** ఇది కేడీల రాజ్యం.. బేడీల రాజ్యం అని, సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు.. కోతల రేవంత్‌రెడ్డి అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 2 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని, వారికి డబ్బులు ఇవ్వకుంటే ఔటర్ రోడ్డును దిగ్బంధిస్తామని హెచ్చరించారు. శనివారం సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో హరీశ్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీతారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా హరీశ్ రావు మట్లాడుతూ..లగచర్ల, గద్వాల జిల్లాలో రైతులకు బేడీలు వేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి మిల్లెట్‌లకు, పప్పులకు తేడా తెలియదని, దేవుడు తనను పొడుగుగా ఆయనను పొట్టిగా పుట్టించారని వ్యాఖ్యానించారు. మరోవైపు.. తెలంగాణలో గత కేసీఆర్ ప్రభుత్వ అవిశ్రాంత కృషి కారణంగా వైద్య సీట్లు అసాధారణంగా పెరిగాయని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆధ్వర్యంలో

# ఆధ్యాత్మిక, శారీరక ఆరోగ్యంపై ప్రాముఖ్యత





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 21:** శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో ఆరోగ్యం కుటుంబ సంక్షేమ మరియు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ యోగాకు నిత్యజీవితంలో ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గమనించాలని, ఆధ్యాత్మిక, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అద్భుతమైన సాధన యోగా అని అన్నారు. యోగా అనేది శరీర వ్యాయమమే కాకుండా జీవన విధానంలో భాగమని, ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆనందంగా ఉండాలని గవర్నర్ అన్నారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ యోగా ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన బహుమతి అని, "యోగా కేవలం వ్యాయామం కాదు, ఇది శరీరం, మనస్సు మరియు ఆత్మను ఏకం చేస్తుందని, ఆరోగ్య సమస్యలకు ఇది ఉత్తమ పరిష్కారం" అని అన్నారు. యోగా చేయడానికి దృఢ సంకల్పం మరియు మంచి గురువు అవసరమని, యోగ సాధన ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం తోపాటు ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులలో యోగాభ్యాసం ద్వారా ఒత్తిడిని నివారిస్తుందని ఏకాగ్రతను పెంపొందిస్తుందని, ప్రతి పాఠశాలలో యోగా తరగతులు నిర్వహించాలని ఈ యోగ సాధన ద్వారా విద్యార్థులకు మానసిక స్పష్టత, శారీరక బలం మరియు ఏకాగ్రతను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని ఆయన అన్నారు. యోగ ధ్యానం అనేది ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడు సాధనమని **ప్రపంచ సమాజానికి యోగా అనే గొప్ప వరాన్ని అందించిన మహర్షి** పతాంజలి చిరస్మరణీయులను అన్నారు.
క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసిన గడ్డ మన దేశమని, యోగాను అన్ని దేశాలకు చాటి చెప్పి వైద్యులకు పని లేకుండా ఆరోగ్యవంతులను కాపాడే సాధనమని అన్నారు. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మానసిక ఉల్లాసంతోపాటు చురుకుగా పని చేస్తారని,
అదేవిధంగా యోగ ఎలాంటి వ్యాధులనైన నయం చేసే సాధనమని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత అలవర్చుకోవాలని అన్నారు. జబ్బు వస్తే ఎంతో ఖర్చు పెడతారని దానికి ముందే ఆరోగ్యంగా ఉండడానికి యోగా లాంటి అలవాట్లను పాటించినట్లయితే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, ఆరోగ్యశాఖ సెక్రటరీ క్రిస్టినాజో చొంగత్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి. కర్ణన్, యువతి యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ప్లీనరీ

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా ప్లీనరీ భాగ్యనగర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ హాజర్ ఈ ప్లీనరీలో, తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.అధ్యక్షులు, ధార సత్యం, ప్రధాన కార్యదర్శి, కొత్త రవి, ఉపాధ్యక్షులు,ఆర్కే నాగని, జాయింట్ సెక్రెటరీ, సామ నిరంఆజన్, సెక్రటరీ, జంగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులుగా, కె.వి,రంగారెడ్డి నియామకం. కోదండరాం చేతుల మీదుగా ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మద్దతు గత ఎన్నికలలో ఇచ్చిన మాట వాస్తవం కేసీఆర్ నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా పోరాడడం కోసం నిర్ణయం తీసుకున్నాము, రాష్ట్రంలో ప్రతి సమస్య మీద మాట్లాడే అవకాశాన్ని మనం పొందగలుగుతున్నాము. అంతకుముందు ధర్నాలు, ప్రెస్ మీట్ పెట్టే అవకాశం లేకుండే అని తెలియజేశారు , కుంట్ల ధర్మార్జును మాట్లాడుతూ, కోదండరాం గారి నాయకత్వంలో పార్టీని బలోపేతం చేయడమే మన కర్తవ్యం అనేక భూ పోరాటాలు విద్యార్థుల ఉద్యమాలు ఎన్నో రకాలుగా తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో నిర్వహించాము అని కొనియాడారు. ఈ ప్లీనరీలో బైరు, రమేష్, పల్లె వినయ్ రాష్ట్ర కమిటీ సభ్యులు, మహిళా నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మనస్సు ప్రశాంతతకు యోగా దోహదం





**కుత్బుల్లాపూర్ - జూన్ 21:(నవభూమి ప్రతినిధి)**అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమాన్ని గత ఐదు సంవత్సరాలుగా పతాంజలి యోగ వారు నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ జడ్జ్ జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. కె ఎస్ ఆర్ మాట్లాడుతూ యోగా అనేది మన ఆరోగ్యానికి ఎంతో మంచిది యోగ చాలా రోగాలను నిరోధిస్తుంది ప్రతి ఒక్కరు యోగా చేయడం చాలా మంచిది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొలన్ లక్ష్మారెడ్డి, మల్లికార్జున్, ఏనుగులసత్తిరెడ్డి, నరసింహారెడ్డి,శ్రీలక్ష్మి,య ాదయ్య,కోటయ్య,గిరిబాబ ు,అనిల్కుమార్,మనీల్,రఘు వంశీ, మరియు పతాంజలి యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్యార్థులతో భోజనం చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర , ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తన తొలి కార్యక్రమంగా గౌలిదొడ్డి లోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ సెంటర్ ను శనివారం నాడు(21 జూన్ 2025) సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన హాస్టల్‌లోని బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వారితో సాన్నిహితంగా ముఖాముఖీ మాట్లాడారు. రాష్ట్రంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొద్ది గంటల వ్యవధిలోనే విద్యార్థులతో భోజనం చేసిన తొలి మంత్రిగా ఆయన గుర్తింపు పొందారు.మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. విద్య, వసతి, పోషణ తదితర అంశాలలో మరింత మెరుగుదల కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సామాజిక సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీమతి అలుగు వర్షిణి , చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , వికలాంగుల సంస్థ చైర్మన్ వీరయ్య కళాశాల ప్రిన్సిపాల్, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

### బిజెపి మూడుచింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు తప్పెట్ల నరేందర్ గౌడ్



**శామీర్‌పేట, జూన్ 21 (నవభూమి ప్రతినిధి) :** ప్రతిరోజు యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం అవుతుందని, యోగా సాధనతో జీవితం సమతుల్యం అవుతుందని బిజెపి మూడుచింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు తప్పెట్ల నరేందర్ గౌడ్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేశవరం గ్రామం సూపర్ సంగీత్ ఫంక్షన్ హాల్లో బిజెపి మూడుచింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు తప్పెట్ల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో యోగ గురువు తపట్ల ఆంజనేయులు గౌడ్ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నాగరాచారి, మాజీ మండల అధ్యక్షులు నంద్యాల శ్రీనివాస్, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి గుగులోత్ వెంకటేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు సింగం విజయలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి ఇలాసాగరం శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు పరమేష్, మహేష్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు వీరేష్ నాయక్, బూత్ అధ్యక్షులు బాబు, సురేష్, మల్లెపల్లి రాజు, సూర్య, నవీన్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగపై అవగాహన





**కుత్బుల్లాపూర్ - జూన్ 21:(నవభూమి ప్రతినిధి)**ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా దుండిగల్ మున్సిపల్ పరిధిలోని అన్ని గవర్నమెంట్ ఇన్స్టిట్యూషన్స్ నందు యోగ పైన అవగాహన ఏర్పరిచినారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు స్కూల్స్ విద్యార్థినీ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు జీవితంలో యోగాను ఓ భాగం చేసుకోవాలి





**కుత్బుల్లాపూర్ - జూన్ 21:(నవభూమి ప్రతినిధి)**దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తా వేదిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలుమున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీగారి ఆశయం ఆరోగ్య భారత నిర్మాణం ప్రతి వ్యక్తి తన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని ఉరుకులు పరుగుల జీవితంలో వత్తిడికి గురై గుండెపోటు,పక్షవాతం ఇతర అనారోగ్యం సమస్యలతో అర్ధాంతరంగ ప్రాణాలు కోల్పోతున్నారు ప్రస్తుతం వాతావరణంలో మార్పులు బయట దొరికే కలుషిత ఆహారానికి దూరంగా ఉంటూ ఎన్ని పనులు ఉన్నా కచ్చితంగా కనీసం ప్రతి రోజు ఒక గంట యోగా వ్యాయమానికి సమయం ఇవ్వాలి అప్పుడే కుటుంబంలో అందరు ఆరోగ్యం గా ఉంటారు తద్వారా దేశం సంపూర్ణ ఆరోగ్య దేశంగా బాసిల్లుతుందన్నారు

యోగ మనకు మనం ఎవ్వరం ఒకరం చేసుకోలేము కావున గురువు సమక్షంలో చేస్తేనే ఉత్తమ ఫలితం వస్తుంది ప్రతి రోజు లిదుండిగల్ మున్సిపల్ పరిధిలో బౌరంపేట్, డి పోచంపల్లి, దుండిగల్ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ సంస్థ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ఉచిత యోగ శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. ఆయుష్ మంత్రిత్వ శాఖ ద్వారా ప్రభుత్వం నియమించిన బౌరంపేట్, దుండిగల్లో యోగ టీచర్లు కూడా అందుబాటులో ఉన్నారు బయట కుదరని వారికీ వీరు కాకుండా ప్రైవేట్ యోగ టీచర్ లు కూడా ఎంతో మంది అందుబాటులో ఉన్నారు కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనగలరు మీరు మీ కుటుంబం స్వీయ రక్షణ పొందగలరు ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో పతంజలి యోగ శిక్షక్ బత్తిని కిషన్ గౌడ్ ప్రోటోకాల్ ఆసనాలు వాటి విశిష్టత గురించి తెలియజేశారు బీజేపీ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి గారు బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విగ్నేష్వర్ గారు ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యామ్ రావ్ గారు సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, రామచంద్రరెడ్డి, గోనె మల్లారెడ్డి ప్రభాకర్ రెడ్డి, దమ్మగారి సీతారాం రెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి నర్సింహా చారి,మధు గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు

## గాంధేయ వాదానికి ప్రతీక, రాజ్యాంగ విలువలకు ప్రతిరూపం ఎన్ఎస్ బోసు రాజు





హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 21:గాంధేయ వాదానికి ప్రతీక.. రాజ్యాంగ విలువలకు ప్రతిరూపం ఎన్.ఎస్ బోసు రాజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కర్ణాటకలోని రాయచూర్ లో శనివారం బోస్ రాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. ఆయన ఆత్మకథ చైతన్య సాగర పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. భారత జాతీయ కాంగ్రెస్ సిద్ధాంతాలను, విలువలకు కట్టుబడి బోసు రాజు జీవించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో బోసు రాజు ఎప్పుడు ముందుంటారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లా అధ్యక్ష స్థాయి నుంచి ఏఐసీసీ కార్యదర్శి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మంత్రి స్థాయికి ఎదిగిన నాయకుడు అని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ విధానాలను పునికిపుచ్చుకున్న వ్యక్తి బోసు రాజు.. కాంగ్రెస్ పార్టీ విధానాలను విస్తరించేందుకు, పార్టీని బలోపేతం చేసేందుకు.. ఆయన జీవితం మొత్తం కష్టపడ్డారు. పార్టీ ఎక్కడ కష్టంలో ఉంటే అక్కడకు ఏఐసీసీ ఆదేశాలతో వెళ్లి పార్టీకోసం పనిచేసిన నిబద్ధతగల నాయకుడు అని చెప్పారు. తెలంగాణలో సైతం పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు.

ధైర్యంగా సంస్కరణల కోసం పోరాడటం, శాస్త్రీయ దృష్టికోణాన్ని ప్రోత్సహించటం, జాతీయ మరియు ప్రాథమిక విధులను పాటించటం ఇవన్నీ ఆయన వ్యక్తిత్వంలో నిత్యంగా ప్రతిఫలించాయి.తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ప్రచార కమిటీ చైర్మన్ గా, సీఎల్పీ నాయకుడిగా పనిచేసిన సమయంలో బోసురాజు ఏఐసీసీ కార్యదర్శిగా ఉన్నారని గత అనుభవాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బోసు రాజు కృషి కీలకమైంది అన్నారు. కర్ణాటక గెలుపులోను బోసు రాజు కృషి గొప్పదని చెప్పడంలో సందేహం లేదనీ డిప్యూటీ సీఎం అన్నారు.కాంగ్రెస్ పార్టీకి వారు ఇంకా సేవ చేసేందుకు ఆయు, ఆరోగ్యాలను భవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ.. మరొక్కసారి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సఫల్ గూడ మినీ ట్యాంక్ బండ్‌పై మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి విగ్రహాల ఏర్పాటు చేయాలి

### మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రికి వినతి పత్రం అందజేసిన బీసీ సంఘం నేతలు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పైన సమాజంలోని అణగారిన వర్గాల్లో చైతన్యం, విద్య నేర్చుకోవటం పై అవగాహన, విలువలను పెంపొందించిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, ప్రజా గాయకుడు గద్దర్ వంటి ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతిపత్రం అందజేసినట్లు బీసీ సంఘం నేతలు తుపాకుల జనార్ధన్ శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెల్లడించారు అణగారిన వర్గాలకు చెందిన నాయకులను భవిష్యత్ తరాల వారు స్మరించుకొనేందుకు వారి జయంతి ఉత్సవాలను నిర్వహించుకుంటూ స్ఫూర్తి పొందే విధంగా విగ్రహాల ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందనే బీసీ సంఘం నేతలు పేర్కొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ఎల్బీనగర్ నవ భూమి ప్రతినిధి** :ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ నందు ఈరోజు జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని వ్యా యామ విద్య విభాగం, ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో " అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని " నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపకుల చేత కళాశాల అధ్యాపకులు మరియు నిత్య యోగా సాధకులు నక్క నరసింహ, డా.నోముల వెంకటేశ్వర్లు నిత్యజీవితంలో యోగ ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ రకాల యోగా ఆసనాలను సాధన చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేష్ బాబు మాట్లాడుతూ నిత్య యోగా సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు శ్రీనివాస్ రెడ్డి, ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఈ.యాదగిరి రెడ్డి, డా.ఎస్.శారదా దేవి, ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఏ.యాదయ్య, ఫిజికల్ డైరెక్టర్ డా.కె. అనిత, లైబ్రేరియన్ డా.ఎ. దుర్గాప్రసాద్ మరియు అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, ఎన్సిసి క్యాడెట్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో మనిషి ఒత్తిడిని తగ్గించి ఆత్మ స్థైర్యన్ని పెంచుతుంది



**కుత్బుల్లాపూర్ - జూన్ 21:(నవభూమి ప్రతినిధి)**జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భాగ్యరాధి జూనియర్ కళాశాల, చింటల్ ప్రాంగణంలో యోగా దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారుఈ యోగా కార్యక్రమంలో మొత్తం 600 మందికి పైగా విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరూ సమూహంగా యోగా ఆసనాలు, ప్రాణాయామాలు చేశారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతు, యోగాను ప్రతిరోజూ జీవనశైలి లో భాగం చేసుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. యువతలో ఒత్తిడి తగ్గించి, మానసిక స్థైర్యాన్ని పెంచేందుకు యోగా ఒక గొప్ప మార్గం, అని వివరించారు. వారు విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను గురించి అవగాహన కలిగిస్తూ, రోజువారీ జీవితంలో సాధనగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆరోగ్య చైతన్యాన్ని పెంచేందుకు, మరియు సంపూర్ణ మనోబలాన్ని పెంపొందించేందుకు చక్కటి ఉదాహరణగా నిలిచింది.



# తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు









**అల్వాల్, నవ భూమి ప్రతినిధి, జూన్ 21:**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గ అధ్యక్షులు పుట్నాల కృష్ణ ఆధ్వర్యంలో... తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి రోజును ఉద్యమకారుల ఐక్యత దివస్ గా ప్రకటిస్తూ జయశంకర్ సార్ 16 వర్ధంతి సందర్భంగా ఈ రోజు అల్వాల్ లోని వారి విగ్రహానికి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.నేటి ఉద్యమకారుల ఐక్యత దివస్ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనలో భాగంగా ఉద్యమకారులకు అండగా ప్రభుత్వాలు నిలవాలని, ఇందుకు అనుగుణంగా ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు పై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ నేడు ఉద్యమకారుల ఐక్యత దివస్ ప్రకటనతో పాటు సెప్టెంబర్ 17 వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టబోయే ఉద్యమకారుల కార్యచరణ ప్రకటన విడుదల, నేటి కార్యక్రమంలో.. జె.ఏ.సి నాయకులు మల్లెపల్లి లక్ష్మయ్య, మామిడి నారాయణ రాష్ట్ర ఫోరం కమిటీ సభ్యులు కొండా స్వామి, వీరాస్వామి, దయానంద్, గగన్ కుమార్, జానకి రెడ్డి, జంగా సుదర్శన్, జగన్ యాదవ్, సుదర్శన్ రావు యాదవ్, భాను ప్రకాష్, అనిల్ రాజ్, భాస్కర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారుతెలంగాణ జన సమితి ఆధ్వర్యంలోతెలంగాణ జన సమితి పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ దయాకర్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఆయన తెలంగాణకు చేసిన సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో కృష్ణ రవి రాజు అఫ్జల్ కార్యకర్తలు పాల్గొన్నారు

## జయశంకర్ ఆశయసాధనకై యువత ఉద్యమించాలి



**కుత్బుల్లాపూర్ - జూన్ 21:(నవభూమి ప్రతినిధి)**జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా షాపూర్ నగర్ లోని ఉషోదయ టవర్స్ వద్ద ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు తెలంగాణ ఉద్యమకారుల వేదిక కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ జయశంకర్ కలలుగన్న తెలంగాణ కోసం మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు ఈ సందర్భంగా జయశంకర్ సార్ ఉద్యమం జరిగేటప్పుడే తెలంగాణ కోసం ఇప్పుడు ఉద్యమం చేస్తున్నాం తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రజల కోసం మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉంటుందని భవిష్యత్తు ముందే ఊహించి చెప్పారు జయశంకర్ సార్ చెప్పినట్లే తెలంగాణ వచ్చినంక కూడా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఏ మాత్రం నెరవేరలేదు అందుకనే తెలంగాణ అభివృద్ధి కొరకు మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. బీజేపీ రాష్ట్ర నాయకులు మల్లారెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో సూరం నరసింహులు, వి. జానయ్య, సిద్ధిరాములు, ఎర్ర వీరన్న, మహేష్, తదితర నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## మానసీక వత్తిడి తగ్గాలంటే యోగాను అభ్యసించాలి



**కుత్బుల్లాపూర్ -జూన్ 21:(నవభూమి ప్రతినిధి )**నవభనిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ యోగా దినోత్సవం భారత దేశానికి దక్కిన గౌరవం న్నారు వేదాలలోని యోగా గురించి వివరించడం జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ ఆశయం మన యోగా ప్రాధాన్యతను ప్రపంచవ్యాప్తం చేస్తూ ఆరోగ్య భారత్ నిర్మాణంలో భాగంగా 2014సెప్టెంబర్27నఐక్యరాజ్యసమితి లోని సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకోవాలని ప్రతిపాదించడం దానికి ప్రపంచంలోని 193 దేశాలకు సంబంధించిన ప్రతినిధులలో 175 మంది ఆమోదించడంతో మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవం 2017 జూన్ 21న న్యూఢిల్లీలోని రాజ్ పత్ నిర్వహించడం జరిగిందని యోగా అనేది కేవలం ఈరోజే కాకుండా ప్రతి ఒక్కరూ రోజు కనీసం 30 నిమిషాలు చేయడం ద్వారా మనం నిత్యం ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి లను మరియు ఇతర అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చని సైంటిఫిక్ గా నిరోపితమైందని ప్రతి ఒక్కరూ రోజు యోగ మరియు ధ్యానం దినచర్యలో భాగం కావాలని యోగా చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి అని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఐటి మిలన్ అశ్విన్ కుమార్, దాసి నాగరాజు, సుమన్ రావు, శ్రీనివాస్ గుప్తా,సచిన్, దేవేందర్ రెడ్డి,సంతోష్ , సతీష్ కృష్ణ, వెంకటేశం ముదిరాజ్, బాబు చౌదరి, అశోక్ కుమార్, వేణు, వివిధ కాలనీవాసులు ప్రజలు పాల్గొన్నారు

# టెలికామ్ కాలనీలో ఘనంగా యోగా దేనిర్వహణ








**అల్వాల్ , నవ భూమి ప్రతినిధి, జూన్ 21:**వెంకటాపురం డివిజన్ టెలికం కాలనీలో భారతీయ యోగా సంస్థ వాల్మీకి జోన్ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా%అ% జరుపుకున్నారు. యోగ గురువు బిక్షపతి యోగాసనముల విశిష్టత గురించి తెలియపరిచారు యోగ చేయడం వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని బలము మరియు సమతుల్యత ను పెంచడంలో సహాయపడుతుందని ఒత్తిడి ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుందని రక్తపోటును తగ్గించడంలో జీర్ణక్రియను మెరుగుపరుత్రములు యోగ ఆసనాలు సహాయపడతాయని ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రమణారెడ్డి పిల్లి సంజయ్ కుముదా దేవి వీరభద్ర శాస్త్రి మాణిక్య రెడ్డి శ్రీధర్ రెడ్డి మురళి కృష్ణ కంటెస్టెడ్ కార్పొరేటర్ శివాభిషేక్ వెంకటనారాయణ సంజయ్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల సమస్యలను సిఎం దృష్టికి తీసికెళ్తాం:

## మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి





**కుత్బుల్లాపూర్ - జూన్ 21:(నవభూమి ప్రతినిధి)**ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ ని తెలంగాణ రాష్ట్ర లేబర్ మినిస్టర్ వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు , అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 214 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు గతరెండుసంవత్సరాలుగా నిధులు ఇవ్వకపోవడం వలన 214 పాఠశాలల యజమాన్యాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఇప్పటి వరకు బకాయిలు ఉన్నటువంటి నిధులను వెంటనే ఇప్పించవలసిందిగా కోరడం జరిగింది. దానికి మంత్రులు సానుకూలంగా స్పందించి మీ సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు ,రాష్ట్ర కోశాధికారి, ఎస్ జయసింహ గౌడ్ , అచ్చంపేట జిల్లా నుండి రాష్ట్ర అడ్వైజర్ సీఎం రెడ్డి , కరీంనగర్ జిల్లా నాయకులు సురేందర్, మహబూబాద్ జిల్లా నాయకులు నరేష్ రెడ్డి, జనగాం జిల్లా నాయకులు ఉపేందర్ రెడ్డి , మేడ్చల్ జిల్లా కోశాధికారి పరుశురాం గౌడ్, బాలానగర్ మండల అధ్యక్షులు సుశీల్, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శిలు జి తిరుపతిరెడ్డి మరియు కే నర్సిరెడ్డి, కోశాధికారి కే శ్రీకాంత్, మండల జాయింట్ సెక్రెటరీ రవిరాజా మరియు బల్వంత్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్‌లో ఉన్న 8000 కోట్ల బోధనా ఫీజులు, ఉపకారవేతనాల

# బకాయిలను సత్వరమే విడుదల చేయాలి

- ◆ విద్యారంగంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దిష్టమైన సమీక్ష చేయాలి
- ◆ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం
- ◆ ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్










**హైదరాబాద్ - జూన్ 21:(నవభూమి ప్రతినిధి )**రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లోఉన్న8000కోట్లఇంటర్మీడియట్,డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ,బీఈడీ తదితర వృత్తి విద్యా కోర్సుల విద్యార్థుల బోధన మరియు ఉపకారవేతన ఫీజు బకాయిలను సత్వరమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు,కార్యదర్శి ఆర్. బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించి, అమలు చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం,ఇప్పుడు అదే ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తున్నదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నత విద్యారంగాన్ని అభివృద్ధి పరచి, మేధో సంపత్తిని పెంచాల్సినపాలకులువిస్మరిస్తున్నారని అన్నారు. విద్యార్థులను ఓట్లతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కార దిశగా అడుగులు వేయాలని వారు కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యశాఖ మంత్రిగా ఉండి కూడా ఇతర అంశాలపై దృష్టి సారిస్తున్నారే తప్ప, విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయకపోవడం దుర్మార్గమన్నారు

గత నాలుగు సంవత్సరాలుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. బోధన రుసుములు, ఉపకార వేతనాల కోసం రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారని వారు అన్నారు. ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన, చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు ఉపకారవేతనాలు, బోధన ఫీజులు కలిపి 2021-25 విద్యాసంవత్సరం నాటికే రూ.7000 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు.మరల ఇప్పుడు 2025-26 విద్యా సంవత్సరానికి 1000కోట్ల అదనపు ఫీజులు అవసరం పడుతుందన్నారు. ఫీజుల విడుదల్లో ఆలస్యం, సంక్షేమ శాఖలు విడుదల చేసిన బిల్లులు ట్రెజరీల్లో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం అప్పులు చేసి కళాశాలల్లో ఫీజులు చెల్లించి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఫీజు బకాయిలను సంక్షేమ శాఖల ద్వారా కళాశాలలకు టోకెన్లు ఇస్తున్నా, ట్రెజరీ నుండి మాత్రం నిధులు మంజూరు కావడం లేదని ఆరోపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఎన్నికల ప్రచారంలో నేతలు బోధన ఫీజుల బకాయిలను విడుదల చేస్తామని విద్యార్థుల పక్షాన ఉంటామని హామీ ఇచ్చారని, కానీ ఆ హామీని ప్రస్తుతం విస్మరిస్తున్నట్లు అనుమానం కలుగుతోందని వారు ఎద్దేవా చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా 1400 ఇంటర్ కళాశాలల్లో 9లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 944 డిగ్రీ కళాశాలల్లో 6లక్షల మంది విద్యార్థులు, 262 ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒక లక్షా 20వేల మంది విద్యార్థులు, 200 పీజీ కళాశాలల్లో 20వేల మంది విద్యార్థులు ఉన్నారని వీరిలో ప్రధానంగా ఉపకార వేతనాల మీదే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారన్నారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ అంటూ ప్రైవేట్ కళాశాలలను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని విమర్శించారు.ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రంలో వందలాది ప్రైవేట్ కళాశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రధానంగా అధ్యాపకుల జీతభత్యాలు, కళాశాలల నిర్వహణ తదితర సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో విద్యా రంగ బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలల నిర్వహణ చేయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కూడా ఉన్నాయని వారు స్పష్టంచేశారు.

ఉన్నత విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీద్ అలీఖాన్, హేమంత్, మహమూద్,విశాల్, నితిన్,కీర్తన, మృణాళిని, సీమ, రమ్య, నళిని, నదీమ్, కిషోర్ లతో పాటు 50మంది బాధిత విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

- ◆ చిన్న పత్రికలను ఆదుకోవాలి
- ◆ కమిషనర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 21**:రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంకను కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుడితాడు బాపురావు, పద్మనాభరావు తదితరులు కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రలో ప్రధానంగా చిన్న పత్రికల యజమానులు, సంపాదకులు, విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను మామిడి సోమయ్య దృష్టికి తీసుకొచ్చారు. గత సంవవత్సరం కాలంగా ప్రభుత్వం నుంచి రావలసిన ప్రభుత్వ ప్రకటనల బిల్లులు రాకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదే విధంగా ఆర్ఎన్ఐ గుర్తింపు పొంది రెగ్యులారిటీ ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్ చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు తదితర



అనేక సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలకు సంబంధించి ఆమె అన్ని విషయాలపై సానుకూలంగా స్పందించారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ పిలుపు





**కుత్బుల్లాపూర్ - జూన్ 21:(నవభూమి** ప్రతినిధి)భారత కమ్యూనిస్టు పార్టీ నిబంధన వారి ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఓసారిమహాసభలునిర్వహించుకుంటామని ఆ మహాసభల్లో ఈ మూడు సంవత్సరాల కాలంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని రాబోవు రోజుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కోసం పోరాట రూపాలను నిర్మించుకుంటామని అదేవిధంగా పార్టీ బలోపేతం కోసం నాయకత్వం తీసుకోవాల్సిన సూచనలను కార్యక్రమాలను చర్చించుకొని నూతన నాయకత్వాన్ని ఎన్నుకుంటామని అందులో భాగంగానే మేడ్చల్ జిల్లా సిపిఐ మహాసభలు గత నెల 25న ఈసీఐఎల్ లో నిర్వహించుకొని 15 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకొని నూతన జిల్లా కార్యదర్శిగా కామ్రేడ్ ఉమా మహేష్ ని ఎన్నుకోవడం జరిగిందని నేడు మేడ్చల్ జిల్లా విలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో 15 మండలాలు ఉండగా కేవలం నాలుగు డిగ్రీ కాలేజీలు ఉండడం ఈ జిల్లా ప్రజలు చేసుకున్న పాపమని ఈ జిల్లా సుమారు 15 లక్షల మంది డిగ్రీ విద్యను అభ్యసిస్తున్నారని కొన్ని లక్షల మంది ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల ఉన్నత విద్యకు దూరమైన పరిస్థితులు కూడా ఉన్నాయని కావున మేడ్చల్ జిల్లాలో మండలానికి ఒక డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయడానికి పోరాటం నిర్వహిస్తామని అన్నారు అదేవిధంగా ప్రజలు వారి సంపాదనలు ఎక్కువ శాతం విద్య కోసం వైద్యం కోసం ఖర్చు పెడతారని అలాంటి విద్య, వైద్యం నేడు పేద మధ్యతరగతి ప్రజలకు భారంగా మారిందని ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు మంత్రులు ప్రైవేటు మరియు కార్పొరేట్ కళాశాలల ఆసుపత్రుల ప్రారంభోత్సవాలకు వెళ్లడం ప్రత్యక్షంగా ప్రజలను ఆస్ డబ్బులు పెట్టి విద్యను వైద్యాన్ని కొనాలని ప్రచారం చేస్తున్నట్టు కనిపిస్తుందని ఇది సిగ్గుచేటుకరమని వెంటనే అలాంటి ప్రారంభోత్సవాలను మానుకొని ప్రభుత్వ విద్యా వ్యవస్థలను వైద్య వ్యవస్థను బలోపేతం చేయడానికి పూనుకోవాలని ఆ విధంగా చేయడానికి సిపిఐ పార్టీ తరఫున రానున్న రోజుల్లో పోరాటం నిర్వహిస్తామని అన్నారు. జిల్లా మొత్తం 80 శాతం పరిశ్రమలతో కార్మికులతో నిండి ఉందని కానీ పరిశ్రమల యాజమాన్యాలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినటువంటి కార్మికులకు తక్కువ వేతనాల నుంచి వారిని బానిసలుగా తయారుచేసి ఈ జిల్లా వాసులకు ఉద్యోగాలను కల్పించట్లేదని కావున సిపిఐ తరఫున స్థానిక నిరుద్యోగులకు 75% రిజర్వేషన్ కల్పించడం కోసం పోరాటం నిర్వహిస్తామని అన్నారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో బి ఆర్ ఎస్ హాయంలో వేల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించింది అధికారంలోకి వచ్చాక ఆ కబ్జాలను తొలగిస్తారని అనుకుంటే నేడు అవే కబ్జాలు మరింతగా పెరిగిపోయాయని దీనికి బదులు ప్రభుత్వమే ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు ఉచితంగా కల్పిస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు కలుగుతుందని ఆ విధంగా చేయని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో భూపోరాటం కూడా నిర్వహించి పేదలకు గతంలో ఇచ్చినట్టే మరోసారి భూములు పంచుతామని చెప్పారు అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలు కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 1000 మంది ప్రతినిధులు పాల్గొంటారని భవిష్యత్తు కార్యక్రమాలను చర్చిస్తారని ఈ మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, సత్య ప్రసాద్, వి శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు సల్మాన్ బిగ్, రాములు గౌడ్, రాకేష్ లు పాల్గొన్నారు

# షాపూర్ నగర్ భవన నిర్మాణ కార్మికుల అడ్డా పునరుద్ధరణకు డిమాండ్

**కుత్బుల్లాపూర్ - జూన్ 21:(నవ భూమి ప్రతినిధి)**షాపూర్ నగర్ మెయిన్ రోడ్డు రంగ భుజంగ వద్ద దాదాపు 30 సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికులు అడ్డగా ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు రోడ్డువైండింగ్ పేరుతో ఈ అడ్డాను మధ్యాహ్న భోజన క్యాంటీన్ డబ్బా ను తొలగించి దాదాపు 500 మంది భవననిర్మాణ కార్మికులు అడ్డ కూలీలు రోడ్డు పాలు చేసి వారి పొట్ట కొడుతున్నారు అధికారులు వెంటనే స్పందించి పునరావాసం కల్పించాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ ఐ ఎన్ టి యు సి బృందం అర్జీ పత్రం అందించి భవన నిర్మాణ కార్మికులకు పునరావాసం భోజనం వసతి కల్పించాలని కోరారు స్పందించిన ఉప కమిషనర్ శ్రీ నరసింహ భవన నిర్మాణ కార్మికులను అడ్డాను పరిశీలించి పునరా వాసంకల్పిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ బాబు ఐ ఎన్ టి యుసిజిల్లా నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఏం జనార్దన్ దరిపెల్లి యాదగిరి వినతి పత్రం అందించారు.

# సైబరాబాద్‌లో అంతర్జాతీయ యోగా వేడుకలు

## జాయింట్ సీపీ గజరావు భూపాల్





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సైబరాబాద్ కమిషనరేట్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండులో యోగ వేడుకలు నిర్వహించారు. "ది ఆర్ట్ ఆఫ్ లివింగ్" ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా వేడుకల్లో పోలీసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఉదయం 6:30 గంటలకు ప్రారంభమైన యోగా కార్యక్రమాల్లో 350 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. యోగా సెషన్‌లో శ్వాస సంబంధిత వ్యాయామాలు, ధ్యానం, వివిధ ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ జాయింట్ సీపీ డా. గజరావు భూపాల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' అనే థీమ్‌తో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అడిషనల్ డిసిపి షమీర్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్లు శ్రీనివాసన్, వెంకట్, శ్వేత, శ్రవణ్, హోంగార్డుల ఇన్‌ఛార్జ్ ఏసీపీ ఇంద్రవర్ధన్, కార్ హెడ్‌క్వార్టర్స్ ఏసీపీ అరుణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు లవకుమార్, నాగరాజు రెడ్డి, వీరలింగం, హిమాకర్, జంగయ్య, ప్రశాంత్ బాబు, తదితర పోలీసులు పాల్గొన్నారు.


### జయశంకర్ సార్ వర్ధంతి వేడుకల్లో ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్‌పల్లి, జూన్ 21(నవభూమి ప్రతినిధి) :** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని జయశంకర్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావడానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులుగా రామస్వామి, రాములు గౌడ్, రాజు, నాగభూషణం, శ్రీనివాస్, శంకర్ గౌడ్, అరవింద్, నర్సింహులు, విష్ణు, వెంకటేష్ తదితరులు పాల్గొని జయశంకర్ సేవలను స్మరించుకున్నారు.



# వెయ్యిమందితో ఘనంగా యోగా దినోత్సవం

## ప్రసాద్ గురూజీ ఆధ్వర్యంలో పలు కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు







**కూకట్‌పల్లి, జూన్ 21, నవభూమి ప్రతినిధి :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు ప్రాంతాల్లో అందరికీ ఆరోగ్యం యోగ స్టూడియో ఆధ్వర్యంలో భిన్నమైన యోగా కార్యక్రమాలు నిర్వహించారు. యోగా గురు ఆర్.ఆర్. ప్రసాద్ గురూజీ సారథ్యంలో కెపిహెచ్బీ స్టూడియో, ఈనాడు ఆఫీస్‌లో వెబినార్లు, జీడిమెట్లలోని లిటిల్ లిల్లీ హై స్కూల్, కూకట్‌పల్లిలోని సెయింట్ రీటా హై స్కూల్‌ల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో వెయ్యిమందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ గురూజీ టీమ్‌లోని యోగా టీచర్లు పలు ఆసనాలు, ధ్యానం, ప్రాణాయామాలపై సూచనలు అందించారు. ఆరోగ్యంగా జీవించేందుకు యోగా అవసరమని, దీని ద్వారా శారీరక, మానసిక స్థిరత్వం సాధ్యమవుతుందని వివరించారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్నవారికి అమృతాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ గురూజీ మాట్లాడుతూ...యోగ అనేది ఎవరికి అవసరమో కాదు, ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారాలని కోరారు. యోగ సాధన ద్వారా అధిక రక్తపోటు, డయాబెటిస్, ఒత్తిడి వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది ఒక జీవన విధానమని, యోగం అనేది ఆరోగ్య సంజీవని, సర్వరోగ నివారిణి' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ ఈశ్వరి, ఏసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఏసిపి మాట్లాడుతూ...తాను గత కొంతకాలంగా యోగా చేస్తుండగా ఎన్నో అనుభవాలు ఎదురయ్యాయని, ఇది తనలో మానసిక శాంతిని, ధైర్యాన్ని పెంచిందని వివరించారు. పలువురు యోగా వాలంటీర్లు సాయి బాబు, హాసిని, రిషిక, అక్షయలు ఈ కార్యక్రమాల విజయవంతానికి సహకరించారు. కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని యోగా ప్రాధాన్యతను మరోసారి చాటి చెప్పారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహణ

## యోగాభ్యాసంలో పాల్గొన్న ఈటల రాజేందర్ వడ్డేపల్లి రాజేశ్వరరావులు





**కూకట్‌పల్లి, జూన్ 21, నవభూమి ప్రతినిధి :** కూకట్‌పల్లి ఎన్కేఎన్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు యోగాభ్యాసంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఈటల రాజేందర్ మాట్లాడుతూ..యోగ భారతీయ సంస్కృతికి అనుబంధంగా ఉందన్నారు. ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ యోగాన్ని రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. యోగ ద్వారా శరీరానికి చురుకుదనం, మనస్సుకు ప్రశాంతత లభిస్తాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు, విద్యార్థులు, కాలనీ సంఘాల సభ్యులు, పత్రికా విలేకరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్‌లో ఇంజినీరింగ్ కోర్సులపై అవగాహన సదస్సు

- విద్యార్థుల భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసిన కార్యక్రమం
- హాజరైన ఉన్నత విద్యామండలి ఛైర్మన్, యూనివర్సిటీ ఉపకులపతి, రిజిస్ట్రార్, రెక్టర్‌లు
- విద్యార్థులు కేవలం అభ్యాసకులు కాదు, వారు దేశ భవిష్యత్తు
- ఇంజినీరింగ్ విద్యను ప్రపంచ స్థాయిలో తీసుకెళ్లేందుకు నూతన సాంకేతికతలపై అవగాహన పెంచుకోవాలి
- ఓపెన్ హౌస్ కేవలం అవగాహనకే కాక, ప్రాముఖ్యత కలిగిన కౌన్సెలింగ్ వేదిక





**కూకట్‌పల్లి, జూన్ 21, నవభూమి ప్రతినిధి :** టీఎస్ఈఏపీసెట్ 2025ను పురస్కరించుకొని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్), తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఓపెన్ హౌస్, అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లోని జేఎన్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వి. నరసింహారెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం అభ్యాసకులు కాదని, వారు దేశ భవిష్యత్తు అన్నారు. 65 శాతం భారతీయులు 35 ఏళ్లలోపువారే కావడంతో, యువత అభివృద్ధికి బలమైన ఆయుధమన్నారు. ఏఐ, డ్రోన్స్, బ్లాక్‌చైన్ వంటి రంగాల్లో నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. కంప్యూటర్ సైన్స్ వంటి కొన్నిపరిశ్రమల్లో ఇప్పటికే సంతృప్తికరమైన ఉద్యోగాలు తగ్గుతున్నాయని, కోర్ బ్రాంచ్‌ల వైపు దృష్టి సారించాలని తెలిపారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ఇంజినీరింగ్ విద్యను ప్రపంచ స్థాయిలో తీసుకెళ్లేందుకు విద్యార్థులు నూతన సాంకేతికతలపై అవగాహన పెంచుకోవాలన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, ఏఐ, ఇండస్ట్రీ 4.0, సస్టెయినబిలిటీ వంటి రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని తెలియజేశారు.

రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ఈ ఓపెన్ హౌస్ కేవలం అవగాహనకే కాక, తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రాముఖ్యత కలిగిన కౌన్సెలింగ్ వేదికన్నారు. కోర్ విభాగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించి, స్వదేశీ సాంకేతికత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. తొలుత ప్రారంభ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఈసీఈ, సిఎస్ఈ, బయోటెక్, ఎన్విరాన్‌మెంటల్, కెమికల్ వంటి విభాగాల్లో విశ్వవిద్యాలయానికి ఉన్న మౌలిక వసతులు, పరిశోధనా శక్తి విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులు వేసేలా ఉంటాయని తెలిపారు.

### ఆకట్టుకున్న ఇంటరాక్టివ్ సెషన్, ఓపెన్ హౌస్

అతిథుల ప్రసంగాల అనంతరం జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు, విభాగాధిపతులు, పరిశ్రమ నిపుణులతో ప్రత్యక్షంగా చర్చించి సందేహ నివృత్తి చేసుకున్నారు. ఈ సెషన్‌ను ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, జేఎన్టీయూహెచ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వి. నరసింహారెడ్డి, క్యాంప్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ సమన్వయం చేశారు. అదేవిధంగా భారత నౌకాశ్రయ రంగంలో మారీటైం ఇండియా విజన్ 2030 ద్వారా లక్షల ఉద్యోగావకాశాలు, కోట్లాది పెట్టుబడులు ఏర్పడనున్నాయని, 100కి పైగా కొత్త ఎయిర్‌పోర్టుల అవసరం తలెత్తుతోందని వివరించారు. విద్యార్థులు ఉద్యోగార్థులుగా కాక, ఉద్యోగదాతలుగా ఎదగాలని వారు పిలుపునిచ్చారు.

మధ్యాహ్న భోజన అనంతరం విభాగాల వారీగా ఓపెన్ హౌస్ నిర్వహించారు. ల్యాబ్స్, అధ్యాపక వర్గం, పరిశోధన కేంద్రాలను పరిశీలించి విద్యార్థులు మౌలిక వసతులపై నేరుగా అవగాహన పొందారు. విద్యార్థులకు భవిష్యత్‌కు మార్గదర్శిఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యపై స్పష్టత కలుగగా, కోర్ విభాగాల ప్రాధాన్యత పట్ల అవగాహన పెరిగింది. నూతన విద్యా విధానానికి అనుగుణంగా సమర్థవంతమైన దిశలో విద్యార్థులు తమ విద్యా ఎంపికలను కొనసాగించేందుకు ఈ ఓపెన్ హౌస్ ఒక స్ఫూర్తిదాయక వేదికగా నిలిచింది.రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, ఇంజినీరింగ్ ప్రవేశాలపై, కోర్ బ్రాంచ్‌ల ప్రాధాన్యతపై సమగ్ర అవగాహన పొందారు.

# యోగ ప్రక్రియ ఒక జీవన విధానం

**పీజేఆర్ స్టేడియంలో ఘనంగా యోగా వేడుకలు**

**పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో విన్యాసాలు**





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 21:** చందానగర్ లోని పిజెఆర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భారీ సంఖ్యలో యోగ అభ్యాసకులు పాల్గొని యోగ ప్రోటోకాల్ ను పాటించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు పుట్ట వినయకుమార్ గౌడ్, తరిగొప్పుల స్వేత, జగన్నాథం, బోనకుర్తి విఠల్ లను అభ్యాసకులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగ అంటే వ్యాయామ ప్రక్రియ మాత్రమే కాదని అదొక జీవన విధానమని అన్నారు. ప్రాపంచిక ఆందోళనలను తగ్గించి మనిషికి ప్రశాంతతను ప్రసాదించే దివ్య ఔషధం యోగ అని అన్నారు. మనిషి ఆయుష్షును పెంచే సాధన ఏదైనా ఉందంటే అది యోగా మాత్రమేనని అన్నారు. అనారోగ్యాల బారిన పడకుండా ముందే అప్రమత్తం అవ్వాలని, అందుకు నిత్యం యోగానే శరణ్యమని అన్నారు. ఈ నేపథ్యంలో పలువురు చిన్నారులు యోగా విన్యాసలతో ఆకట్టుకున్నారు.

## పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో ఎంపీ వద్దిరాజు

**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 21:**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కర్ణాటకలోని కొడగు (కూర్గ్)లో పర్యటిస్తున్నారు.పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులు తమ అధ్యయన యాత్రలో భాగంగా శనివారం దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో ఒకటైన కూర్గ్ చేరుకున్నారు.స్థాయి సంఘం నాలుగు రోజుల అధ్యయన యాత్ర కర్ణాటకలోని మంగళూరులో శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసింది.కూర్గ్ చేరుకున్న సంఘం సభ్యులు ఛైర్మన్ సునీల్ తర్కరే అధ్యక్షతన మెడికెరి (మెరికర) పట్టణంలో సమావేశమయ్యారు.

# సాంకేతిక నైపుణ్యంతోనే ఉన్నత విద్య అవకాశాలు

- శ్రీదత్త విద్యాసంస్థల ఛైర్మన్ పాండురంగారెడ్డి
- విద్యాసంస్థలలో ఘనంగా ప్లేస్మెంట్ అచీవర్స్ డే







**ఇబ్రహీంపట్నం, జూన్ 21 (నవభూమి ప్రతినిధి):** సాంకేతిక నైపుణ్యంతోనే విద్యార్థులు ఉన్నత విద్య అవకాశాలు పొందగలుగుతారని శ్రీదత్త విద్యాసంస్థల ఛైర్మన్ జీ పాండురంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ శ్రీదత్త విద్యాసంస్థల్లో 2024-25 విద్యా సంవత్సరం ఉత్తీర్ణత పొంది, క్యాంపస్ నియామకాల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు అచివర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీదత్త విద్యాసంస్థల ఛైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన సాంకేతిక విద్యతోపాటు అత్యాధునిక టెక్నాలజీలో శిక్షణ ఇస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులకు వంద శాతం ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. క్యాంపస్ ప్లేస్మెంట్లో 46 బహుళ జాతీయ కంపెనీలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగాలను కల్పించినట్లు వివరించారు. గత రెండు సంవత్సరాల నుంచి ఇంజనీరింగ్ విద్యార్థులకు వంద శాతం ఉద్యోగ నియామకాలు కల్పించడంతో పాటు అత్యధికంగా రూ. 24 లక్షల పారితోషకం విద్యార్థులు పొందారని తెలిపారు. శ్రీదత్త విద్యా సంస్థలు నాణ్యమైన విద్యతో పాటు సామాజిక విషయాల పట్ల అవగాహన కల్పిస్తూ సమాజానికి, దేశాభివృద్ధికి ఉపయోగపడేలా ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. టెక్ మహీంద్రా హెచ్‌ఆర్ మేనేజర్ రవిచంద్ర, కాగ్నిజెంట్ క్యాంపస్ ప్లేస్మెంట్ మేనేజర్ అభిషేక్ లు విద్యార్థులకు ఉద్యోగాలు సాధించడంలో ఉపయోగపడే మెలకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ త్త విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ విభవ్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ దేవేంద్ర విక్రమ్ రెడ్డి, అకాడమిక్ డీన్ వెంకట అచ్యుత రావు, ప్రిన్సిపాల్ సెంథిల్ కుమార్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోండి

### జోనల్ కమిషనర్‌కు యుగంధర్ రెడ్డి వినతి

### కోర్టు ఆర్డర్‌తో స్టే వెకేట్



**కూకట్‌పల్లి, జూన్ 21, నవభూమి ప్రతినిధి :** బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమంగా నిర్మించిన భారీ భవనంపై తక్షణమే చర్యలు చేపట్టాలని కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి శనివారం మధ్యాహ్నం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి ఆ ఓ.ఎస్. నేం : 97 ఆఫ్ 2024 లోని 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ,13వ అడిషనల్ ఫస్ట్ క్లాస్ జడ్జి, కూకట్పల్లి వారి ఆదేశాల్లో పిటిషనర్ దారుడు అయినటువంటి ఆవుల రవీందర్ రెడ్డి కూకట్పల్లి సర్కిల్ అధికారులు అకారణంగా అడ్డు తగులుతున్నారని వేసిన టెంపరరీ ఇంజక్షన్‌ను డిస్మిస్ చేసింది. ఇదే కాకుండా గతంలో ఇచ్చిన స్టేటస్ కో ఆర్డర్‌ను వ్యాకేట్ చేయడం జరిగిందని తెలిపే కోర్టు కాపీని జోనల్ కమిషనర్‌కు అందజేస్తూ పూర్తి వివరాలు వివరించారు. తక్షణమే కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమంగా నిర్మించిన భవనానికి వ్యాకేట్ నోటీసు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కీర్తిశేషులు దేవేందర్ రావు జయంతి సందర్భంగా నివాళులు

### పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్‌పల్లి, జూన్ 21, నవభూమి ప్రతినిధి :** మాజీ కౌన్సిలర్ కీర్తిశేషులు కురుమయ్య తనయుడు దేవేందర్ రావు జన్మదినం సంద ర్భంగా కూకట్‌పల్లి పాపారాయుడు నగర్ కేడీఆర్ సర్కిల్ వద్ద ఉన్న కురుమయ్య విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పుష్పాం జలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కురుమయ్య సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి సీనియర్ బజరంగ్, జూనియర్ బజరంగ్ యువ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం

### డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

### మనవరాలితో కలిసి సత్తయ్య యోగాసనాలు



**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 21 (నవభూమి ప్రతినిధి):** ప్రతిరోజు యోగాస నాల ను ఆచరించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్ లోని తన నివాసంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తన మానవరాలితో కలిసి శనివారం యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగాతో శరీరం, మనసు, ఆత్మ ఆరోగ్యంగా ఉంటాయన్నారు. యోగా చేస్తూ ఒత్తిడిని తగ్గించుకొని, ఆనందంగా జీవించాలని సూచించారు.

# వసూళ్ల నేతకు రెడ్ కార్పెట్ వేస్తున్న జిహెచ్ఎంసి అధికారులు

- కూకట్పల్లి టౌన్ ప్లానింగ్ విభాగంలో నాయకుల పెత్తనం
- జిహెచ్ఎంసి ఉన్నతాధికారుల మౌనం వెనుక కారణం ?



**కూకట్ పల్లి, జూన్ 20 నవభూమి ప్రతినిధి :** కూకట్పల్లి టౌన్ ప్లానింగ్ విభాగం చుట్టూ గత కొంతకాలంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతున్నాయి. పాలక పార్టీలే కాదు, ప్రతిపక్షాల నేతలు సైతం ఈ విభాగాన్ని తమ ఎటిఎం గా మార్చుకుంటున్న దారుణ వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల ఓ జాతీయ మతపరమైన రాజకీయ పార్టీకి చెందిన ఓ స్థానిక నేత ఈ టౌన్ ప్లానింగ్ కార్యాలయాన్ని తన అత్తమామల ఇంటిగా మార్చుకున్నాడు. తన పార్టీ పేరు చెప్పుకుంటూ టౌన్ ప్లానింగ్ అధికారుల్ని భయపెట్టి అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు, సమాచారం సేకరించి...వాటిని సొంత వసూళ్లకు అవకాశంగా వాడుకుంటున్నాడు.

**అక్రమార్కుడికి తలుపులు తెరిచిన టౌన్ ప్లానింగ్ విభాగం...**

సాయంత్రం ఐదు తర్వాత ఈ నేత కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. చాయ్, స్నాక్స్ తో అధికారులు అతనికి రాచమర్యాదలందిస్తూ, చర్చల్లో మునిగిపోతారు. టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో తిష్ట వేసిన ఆ నేత, అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదుల ఫొటోలు మొబైల్ ద్వారా సేకరించుకొని నిర్మాణదారులతో బేరసారాలు చేస్తున్నాడు. తాజాగా బాలానగర్ నవజీవన్ నగర్ లో అనుమతుల్లేని ఒక నిర్మాణం కోసం రూ.1.60 లక్షలు వసూలు చేసి, వాటితో బుల్లెట్ బైక్ కొని బుల్లెట్ బండెక్కి వచ్చేస్తాగా అంటూ ఊరేగుతున్నాడు. అయితే.. తాను బేరం చేసిన అక్రమ నిర్మాణాన్ని కూల్చకుండా నిలిపివేస్తానన్న మాటను నిలబెట్టుకోలేకపోయాడు. టౌన్ ప్లానింగ్ అధికారులకు ఇవ్వాల్సిన వాటాలో వారికి హ్యాండ్ ఇచ్చాడు. దీంతో ఆక్రమ నిర్మాణాన్ని అధికారులు సీజ్ చేసి అతనికి షాక్ ఇచ్చారు. కాగా సొమ్ము పంచకపోవడంతో వీరి చీకటి వ్యవహారం బహిరంగమైంది. వసూళ్లు చేసి పంచాల్సిన నేత.. అందిన దాన్ని పంచకుండా అన్ని తానే మింగి వేయడంతో అధికారులు రియాక్ట్ అయ్యారనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనివల్ల అతని వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి.

**ఆ నేత వ్యవహారశైలిపై పార్టీ నేతల మౌనమేంటి ?**

పార్టీ పరువు పోవడమే కాకుండా అక్రమాలు చోటు చేసుకున్నా, సదరు పార్టీ బాధ్యులు మాత్రం పూర్తిగా మౌనంగా ఉండడం గమనార్హం. పార్టీ పేరు చెప్పుకుంటూ పార్టీకి మచ్చ తెస్తున్న నాయకుడిపై ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పార్టీ నైతిక స్థాయిపై అనుమానం కలుగుతుంది.

ఇతని పెత్తనానికి సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? లోపాయికారీ ఒప్పందాలతో నగర అభివృద్ధికి సహకరించాల్సిన ఈ విభాగమే అడ్డు తగులుతోంది అనే విమర్శలు వస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించిన అధికారులపై జిహెచ్ఎంసి సర్వీస్ కండక్ట్ రూల్స్ ప్రకారం విచారణ చేసి, సస్పెన్షన్ లేదా బదిలీ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ విభాగంపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కూకట్ పల్లి టౌన్ ప్లానింగ్ విభాగం కొంతమంది నేతలకు, బ్రోకర్లకు మాత్రమే తెరిచిన వేదికగా మారిపోతోంది. ఇది నగర అభివృద్ధికి ముప్పుగా మారే అవకాశం లేకపోలేదు. పై స్థాయి జిహెచ్ఎంసి అధికారులూ, పార్టీ నాయకత్వాలూ మేలుకోకపోతే.. ప్రజలు ముక్త కంఠంతో గళమెత్తే రోజు దూరంలో లేదు. అక్రమ నిర్మాణదారుల నుంచి వసూలు చేసిన నేతపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలన్న డిమాండ్ కూడా వినబడుతోంది.

# చందానగర్ సర్కిల్ కార్యాలయం ఎదుట బీజేపీ ధర్నా

- అధ్వాన్నంగా మారిన మంజీర పైప్ లైన్ రోడ్డు
- శేరిలింగంపల్లి బీజేపీ ఆధ్వర్యంలో నిరసనయాత్ర
- బిజెపి శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 21:** మంజీరా పైప్ లైన్ రోడ్డు నిర్మాణంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని శేరిలింగంపల్లి బిజెపి నేతలు ధ్వజమెత్తారు. ఊసరవెల్లిలా పార్టీలు మారుతూ ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ వెంటనే రాజీనామా చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ నాయకత్వంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్ సమక్షంలో డివిజన్ అధ్యక్షుడు జితేందర్ అధ్యక్షతన హఫీజ్ పేట మంజీరా రోడ్డు నుండి జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ కార్యాలయం వరకు నిరసనగా శనివారం పాదయాత్ర నిర్వహించారు. నిధులు మంజూరైనా అభివృద్ధి పనులు చేపట్టకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ తరపున ప్రజా పోరాటం చేస్తున్నామని కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తెలిపారు. వర్షాకాలం వచ్చిన తర్వాత ఎక్కడపడితే అక్కడ రోడ్లను ఇష్టారాజ్యంగా తవ్వేసి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కల్పిస్తూ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ప్రజలను ఇబ్బంది పెడితే అధికారులు, ప్రజా ప్రతినిధులను వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిలిచిపోయిన రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ కమీషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బోయిని మహేష్ యాదవ్, మణిభూషణ్, కంటెస్టెంట్ కార్పొరేటర్లు అనూష మహేష్ యాదవ్, కసిరెడ్డి సింధూ రెడ్డి, గంగల రాధాకృష్ణ యాదవ్, నాయకులు కైతాపురం జితేందర్, రమణయ్య, గొల్లపల్లి రాంరెడ్డి, నందనం వినయ, పద్మ, నర్సింగ్ యాదవ్, మాణిక్, లక్ష్మణ్, పవన్, పృథ్వీ గౌడ్, బిజెపి వివిధ మోర్చాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా అడ్లూరి బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్-నవభూమి:** ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ సచివాలయంలో శనివారం సర్వమత ప్రార్థనల అనంతరం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన దస్త్రాలపై తొలి సంతకం చేశారు. దివ్యాంగుల స్వయం ఉపాధి యూనిట్లకు రూ.5 కోట్లు మంజూరు చేశారు. దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలకు రూ.3.55 కోట్ల రివాల్వింగ్ ఫండ్ విడుదలకు ఆమోదం తెలిపారు.

# ఖబడ్దార్ హన్మంత్ రెడ్డి

(1వపేజీ తరువాయి)స్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. హైడ్రా పేరుతో వసూళ్ల దందా చేసే నీవా. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో మూడవసారి గెలిచిన ఎమ్మెల్యే మా నాయకులు కెపి.వివేకానంద్ ని విమర్శించేది. పోటీచేసిన ప్రతీసారి రెట్టింపు మెజారిటీ తో గెలిచి ప్రజల ఆశీస్సులు సంపూర్ణంగా అందుకున్న మా ఎమ్మెల్యే ఎక్కడ. మూడుసార్లు పోటీ చేసి రెండుసార్లు చిత్తుచిత్తుగా ఓడి, ఒకసారి మధ్యలోనే ఎన్నికల బరి నుంచి తప్పుకున్న నీ స్థాయి ఎక్కడ.

వన్మంత్ రెడ్డి ప్రజాక్షేత్రంలో ముచ్చటగా మూడు సార్లు ఓడిపోయిన మీరు మా హ్యాట్రిక్ ఎమ్మెల్యేని విమర్శించే అర్హత మీకు లేదు.. మొన్నటి ఎన్నికల్లో నీవు మూడవ స్థానానికి పడిపోయినా ఇంకా బుద్ధి రాలేదు. ప్రజలెంత చేదరించుకున్న నీకు బుద్ధి రాదు. ఇకనైనా బుద్ధి తెచ్చుకో. గత 18 నెలలుగా కాంగ్రెస్ పాలనలో హైడ్రా పేరుతో ప్రజలను భయపెడుతూ నీవు చేసే వసూళ్లపై నిజాంపేట్ లో ఏ బిల్డర్ ని అడిగిన చెబుతారు. హైడ్రా బూచి చూపెడుతూ వసూళ్లకు పాల్పడే బ్లాక్ మెయిలర్ నీవు. నీ చరిత్రను కుత్బుల్లాపూర్ ప్రజలు మర్చిపోయారు అనుకుంటున్నావా. బాచుపల్లి సాయి నగర్ లో దొంగ పట్టాలు తయారు చేసి అమ్మితే టిడిపి నుంచి వెలివేసిన సంఘటన వాస్తవం కాదా. బాచుపల్లి, మల్లంపేట్, భౌరంపేట లలో నీవు చేసిన అక్రమ దందాలు, ఆక్రమణలు ప్రజలందరికీ తెలుసు.. అన్ని ఆధారాలు మా వద్ద ఉన్నాయి.

హైడ్రా వద్దకు ఎప్పుడు వస్తావో చెబితే మేము రావడానికి సిద్ధంగా ఉన్నాము. బాచుపల్లి, మల్లంపేట్, భౌరంపేటలలోని చెరువులు నాలాలపై నీవు చేసిన ఆక్రమణలపై జైలుకు పోవాల్సింది నీవే.

గత పదేళ్లలో ఐదు సంవత్సరాలు బిఆర్ఎస్ లో ఉండి తర్వాత అమ్ముడుపోయిన నీవు అప్పుడు నిద్ర పోయినావా. ఇప్పుడు చెరువులు, కుంటలు అనుకుంటూ ప్రగల్భాలు పలుకుతున్నావు.నీకు రాజకీయ భిక్ష పెట్టిందే బిఆర్ఎస్ పార్టీ.. ఒకసారి జడ్పిటిసిగా, మరొకసారి ఎమ్మెల్యేకి అవకాశం కల్పించి నీకు రాజకీయ భిక్ష పెట్టిందే బిఆర్ఎస్ పార్టీ. జూబ్లీహిల్స్ లో ఉండే నీకు ఇక్కడ ప్రజల సమస్యలు ఏమి తెలుసు మీ అక్రమ వసూళ్లు కోసమే నీవు కుత్బుల్లాపూర్ కు వస్తున్నావ్ అనేది ప్రజలందరికీ తెలుసు. అయినా నిన్ను ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరు.

అధికారంలో వుండి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడం చేతకాక, పాలనను ప్రక్కదోవ పట్టించడానికి మీరు, సిఎం ఎన్ని సర్కస్ ఫీట్లు చేసినా ప్రజలు అన్ని గమనిస్తున్నారు.. నియోజకవర్గ ఇంచార్జి అని చెప్పుకునే మీరు ప్రజల సంక్షేమం కోసం ఏనాడైనా ముఖ్యమంత్రిని నియోజకవర్గ అభివృధి కోసం నిధులు మంజూరు చేయించారా, కళ్యాణ లక్ష్మి సాధిముబారక్ పథకంలో భాగంగా పెండింగ్లో ఉన్న తులం బంగారం ఇపించారా..? ఆడపిల్లలకు స్కూటీ ఏమైంది, గృహలక్ష్మి పథకం ఏమైంది,?

గత నెలలో ఎంతో అట్టహాసంగా పబ్లిసిటీ చేసిన రాజీవ్ యువ వికాసం అటకెక్కిందా..యధా రాజా..తథా మంత్రులు, అనుచరులు లాగా..మీరు కూడా మీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకోవడానికి హైడ్రా పేరుతో నియోజవర్గం నుండి బ్లాగులు మోస్తున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హన్మంత్ రెడ్డి ఇకనైన మా నాయకులు, ఎమ్మెల్యే వివేకానంద్పై వ్యాఖ్యలు చేసేముందు నోరు అదుపులో పెట్టుకో. లేదంటే రాజకీయంగా నిన్ను తిరస్కరించిన కుత్బుల్లాపూర్ ప్రజలు, మున్ముందు రాజకీయ భూస్థాపితం చేస్తారు..ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు కస్తూరి బాలరాజు, నియోజకవర్గ పార్టీ యువత అధ్యక్షులు దుధిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఏరవ శంకరయ్య, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, వేణు యాదవ్, కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్, యేసు, నదీమ్ రాయ్, ఆటో బలరాం, నార్లకంటి శ్యాం, నార్లకంటి కుమార్, కుంట వేణు, తెలంగాణ సాయి, గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, సాజిద్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సారుకు ఎంపీ వద్దిరాజు నివాళులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 21:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆయన త్యాగనిరతిని స్మరించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు తన సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయుడు జయశంకర్ అని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాంతం స్వరాష్ట్రాన్ని ఆకాంక్షించారని, అందుకోసం తెలంగాణ భావవ్యాప్తికి అహర్నిశలు కృషి చేశారని, స్ఫూర్తిగా నిలిచారని ఎంపీ వద్దిరాజు కొనియాడారు.తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ స్ఫూర్తితోనే బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అహింసా మార్గంలో మహోద్యమాన్ని నడిపి రాష్ట్రాన్ని సాధించి పెట్టి ప్రజల చిరకాల కోరికను సాకారం చేశారని ఎంపీ వద్దిరాజు వివరించారు.

# ప్రతిరోజూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- గురునానక్ వర్సిటీ ఛాన్సలర్ జిఎస్ కోహ్లీ
- విద్యాసంస్థల్లో ఘనంగా యోగా డే వేడుకలు
- యోగాసనాలతో ఆరోగ్యం ప్రాముఖ్యతను చాటిన విద్యార్థులు







**ఇబ్రహీంపట్నం, జూన్ 21 (నవభూమి ప్రతినిధి):** ప్రతిరోజు యోగాను ఆచరించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని గురునానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్, గురునానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించు కొని ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్యాసంస్థల్లో విద్యార్థులు, విద్యాసంస్థల సిబ్బంది, అధ్యాపక బృందం ఉత్సాహభరితంగా యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురునానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్, గురునానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ, వైస్ ఛాన్సలర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా హెచ్ఎస్ సైనీతో కలిసి మాట్లాడుతూ యోగా డే కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యారంగంలో ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, యోగా వంటి సంప్రదాయాలను విద్యావ్యవస్థలో భాగంగా చేయాలనే తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ యోగా దినోత్స వం జరుపుకున్న తీరు గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్, గురునానక్ యూనివర్సిటీ సామూహిక ఆరోగ్యాని కి, జ్ఞానపరమైన చైతన్యానికి ప్రాధాన్యతనిచ్చే దృక్పథాన్ని ప్రతిబింబించిందని చెప్పారు. ముందుగా విద్యార్థులు యోగా పట్ల తమ అనుభ వాలు పంచుకుంటూ, యోగా ఆధారిత సాంస్కృ తిక ప్రదర్శనను చేశారు. ఈ కార్యక్రమంలో గురునానక్ యూనివర్సిటీ రెక్టర్ డా కలైరాసన్ డైరెక్టర్ లు డా ఎస్ శ్రీనాథ్ రెడ్డి, డా. సంజీవ్ శ్రీవాస్తవ, జాయింట్ డైరెక్టర్ డా పార్థసారథి ప్రిన్సిపల్ కే వెంకటరావు, హోమియోపతిక్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా రేణుక బివై, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ డిసిసి అధ్యక్షులు కెఎం ప్రతాప్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ - జూన్ 21:(నవభూమి ప్రతినిధి)** రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం. ప్రతాప్ జన్మదినోత్సవం సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని నందానగర్, అయోధ్య నగర్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా, సిపిఆర్ కాలనీ మరియు తదితర ప్రాంతాలలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళు ్ఫ,ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు కార్మిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులుఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సామాన్య కార్యకర్తలనునాయకు లుగా తీర్చిదిద్దిన ఘనత కె.యం. ప్రతాప్ కే దక్కుతుందన్నారు.ప్రతాప్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని, ప్రజలకు మరిన్ని సహాయ సహకారాలను అందించాలని భగవంతునివేడుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లాభక్ష, ముహమ్మద్ సిరాజ్, షేక్ బాబు మియా, కుత్బుల్లాపూర్నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, మహమ్మద్ పాషా,గరిగే రమేష్ ముదిరాజ్,నక్క ప్రకాష్, బిజిలి కృష్ణ,గార శ్రీనివాస్, గూడ ఐలయ్య గౌడ్, మహమ్మద్ రషీద్, మాద రమేష్,బిజిలి శంకర్, తెలంగాణ గౌస్ భాయ్,బాలరాజ్ చారి, పురుషోత్తం చారి,అచ్చిబాబు, శరభయ్య, రామ్ పాల్, సంజీవ్, సురేష్, బుచ్చిరెడ్డి,వెంకటరమణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,బూడిదరఘురాములు గౌడ్, మల్లం శ్రీనివాస్ గౌడ్, బీచుపల్లి రాజు, ఓం ప్రకాష్, మహమ్మద్ షాకీర్,మొయిన్,దాస్,ఉల్పి వెంకటేష్,జిట్టా రామేశ్వర్ రెడ్డి సుధాకర్ గౌడ్, శాతూరు మహేష్,సామల రాఘవరెడ్డి, జిట్టా బలవంత రెడ్డి, ఊరడి మల్లికార్జున్, పోతురాజ్ మహేందర్ కుమార్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్,మాలగొని వెంకటేష్ గౌడ్, వహీద్, విజయ్ సింగ్, సలీం,ధనరాజ్, వడ్ల లక్ష్మణ్,పాస్టర్ స్మిత్ బాబు, విజయ్ కుమార్ జోషి రామాంజి పాల్గొన్నారు.

## హిందూ వైకుంఠధామానికి మినీ స్టేడియం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించండి.. ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్ - జూన్ 21(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో హిందువుల కోసం గతంలో కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం 10 ఎకరాలు వైకుంఠధామం కోసం సర్వే నెంబర్ 186 లో 5 లక్షల జనాభా క్రీడలు, శారీరిక దృఢత్వం కోసం 5 ఎకరాల స్థలం మినీ స్టేడియం కోసం సర్వేనెంబర్ 186/334 కేటాయించాలని ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో మూడు లక్షల హిందూ జనాభా గలిగిన నిజాంపేట్ కార్పొరేషన్ నందు నిజాంపేట్ ,బాచుపల్లి, ప్రగతి నగర్ మూడు గ్రామాలకు కలిపి వైకుంఠధామం 10 ఎకరాల స్థలం కేటాయిస్తూ 2017లో అప్పటి కలెక్టర్ ఎం.వి.రెడ్డి కేటాయించడం (%జూతీశీఛివ అశీ:ాజ%/565/2017)జరిగింది. 10 ఎకరాలు నందు కనీసం ఒక ఎకరం స్థలంతో కూడా వైకుంఠధామం ఏర్పాటు చేయకపోవడం బాధాకరం. మళ్లీ ఇందులో కేటాయించిన 10 ఎకరాల వైకుంఠధామ స్థలంలో ముస్లిం(3.0%ఖఎ%) క్రిస్టియన్(3.20%ాజ%) హిందువులకు(3.20%ఖఎ%) కేటాయిస్తూ ఆర్డిఓ మల్లయ్య 2020లో ఉత్తర్వులు(%ాతీ.అశీ.దీ% /129/2020) ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు హిందువులకు వైకుంఠధామం కోసం ఒక ఎకరంకూడాకేటాయించకపోవడం బాధా కరం. 2023 సంవత్సరంలో ముస్లిం మతస్తుల (ఈద్గా)కోసం 2 ఎకరాలు కేటాయించడం జరిగింది. కానీ ఇప్పటివరకు హిందువుల వైకుంఠధామం కోసం ఎలాంటి స్థలం కేటాయిం చకపోవడం అధికారులకు హిందువులన్న%ఓ% హిందూ ధర్మం పట్ల చిన్నచూపుగా కనిపిస్తుంది. కావున హిందువుల వైకుంఠధామం కోసం 2020 ఆర్డిఓ ఉత్తర్వుల ప్రకారం 10/3.20 ఎకరాలు స్థలం వైకుంఠధామం కోసం సర్వే నెంబర్ 186 లో తక్షణమే కేటాయించాలనీ...

ఐదు లక్షల జనాభా గలిగిన నిజాంపేట్ కార్పొరేషన్ లో పిల్లలు పెద్దలు ఆడుకోవడానికి మరియు క్రీడల అభివృద్ధి కోసం సర్వే నెంబర్ 186 కానీ సర్వే నెంబర్ 334లో గాని 5 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని గతంలోనే పలుమార్లు కలెక్టర్కి ఫిర్యాదు ఫిర్యాదు చేయడం జరిగిందని. కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం తక్షణమే హిందూ వైకుంఠధామం మరియు మినీ స్టేడియం కోసం క్షేత్రస్థాయిలో మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలం కేటాయించడానికి తగిన ఉత్తర్వులు తయారుచేసి, కేటాయింపులు చేయాలని రెవెన్యూ అధికారులకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఎల్ల స్వామి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవభూమి



## పరేక్ ప్లాస్ట్ పరిశ్రమ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** పటాన్ చెరు పరిధిలోని పరేక్ ప్లాస్ట్ పరిశ్రమ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేయడం జరిగిందని పరేక్ ప్లాస్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు, స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సంగారెడ్డి లోని కార్మిక శాఖ కార్యాలయంలో డీసీఎల్ రవీందర్ రెడ్డి సమక్షంలో పరిశ్రమ యాజమాన్యం తరపున సమీర్ కులకర్ణి, కార్మిక సంఘం తరఫున యూనియన్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ల మధ్య వేతన ఒప్పందంపై చర్చలు జరిగాయని తెలిపారు. మెరుగైన వేతన ఒప్పందం అందిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.వేతన ఒప్పందంలో ప్రధానంగా.. రాబోయే మూడు సంవత్సరాలకు గాను ప్రస్తుతం అందుకుంటున్నా వేతనానికి అదనంగా ప్రతి కార్మికుడు రాబోయే మూడు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 4000 రూపాయల చొప్పున మొత్తం 12,000 వేల వేతనం జరిగిందని తెలిపారు. ప్రతి దసరా పండగకి 2500 రూపాయల యాన్యువల్ డే గిఫ్ట్ తో పాటు, బోనస్, ఇతర సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. తమ సంఘంపై కార్మికుల పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన వేతన ఒప్పందం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లోనూ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. మెరుగైన వేతన ఒప్పందం చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ ను.. పరిశ్రమ కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం ప్రతినిధులు సతీష్, బాల రాజు, రాజు, మంగ రావు, వినోద్, సత్యనారాయణ, శ్రీకాంత్, బాల్ రెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు ఒత్తిడికి లోనవకుండా ఉండటానికి యోగా ఆరోగ్య ప్రధాయినిగా నిలుస్తుంది: సీఐ



**కూకట్‌పల్లి, జూన్ 21(నవభూమి ప్రతినిధి) :** నేటి జీవితంలో పోలీస్ వ్యవస్థలో పని చేయుచున్న ఉద్యోగులు ఒత్తిడికి లోనవకుండా ఉండటానికి యోగా ఆరోగ్య ప్రధాయినిగా నిలుస్తుందని బాలానగర్ సీఐ నర్సింహ రాజు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో సాముహిక యోగా కార్యక్రమాన్ని శనివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 82-ఏళ్ల యోగ గురువు బాబురావు హాజరై, పోలీస్ అధికారులచే యోగ ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లడుతూ ప్రతీ ఒక్కరూ నిత్య జీవితంలో యోగాకు రోజుకు ఒక్క గంట సమయం కేటాయిస్తే ఏలాంటి జబ్బులు దరిచేరవని, యోగా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు.

# వాగ్దేవి పాఠశాలలో ఘనంగా యోగా డే

◆ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన బొల్లారం పోలీసులు

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బొల్లారం మున్సిపల్ పరిధిలోని వాగ్దేవి పాఠశాలలో యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు,ఉపాధ్యాయులు అంతాకలిసి యోగాసనాలు వేసారు. పాఠశాల వ్యవస్థాపకుడు ఎ.ఉదయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ యోగా దానీయొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.

యోగా భారత దేశ సంస్కృతిలో ఒక భాగమని, మనసు ఏకగ్రత కోసం యోగా ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. దేహదారుఢ్యం కోసం కూడా యోగాసనాలు అవసరం పడుతా యని విద్యార్థులకు ఏఖగ్రత కోసం విధిగా యోగాసనాలు వెయ్యాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

**మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ**

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలో భాగంగా బొల్లారంలోని వాగ్దేవి పాఠశాలలో పోలీసులు ఒక కార్యక్రమాన్ని



నిర్వహించారు. మాదక ద్రవ్యాల వాడకంవల్ల కలిగే దుష్పలితాల గురించి అవగహనా కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం మరియు సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి సూచనలు అనుసరించి బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్ కిష్ట రెడ్డి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్బంగా మాదక ద్రవ్యాలకు బానిసను కామని,మాదక ద్రవ్యాలకు బానిసలూ కాకుండా భాధ్యతగల పౌరులుగా ఉంటామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ





కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రదీప్ కుమార్, పండరి, వాగ్దేవి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో యోగాడే









**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో యోగ డే నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగ డే సందర్బంగా పలు యోగాసనాలు వేసారు. పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో యోగా గురించి అవగాహన పెంచడానికి మరియు యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి యోగ ఉపయోగం పడుతుందని తెలిపారు. యోగా అంటే మనస్సు, శరీరం మరియు ఆత్మను ఏకం చేయడం . ఇది ఒక పురాతన భారతీయ విభాగం,యోగా వశ్యత మరియు బలాన్ని పెంచుతుందని, ఇది ఏకాగ్రత మరియు స్వీయ నియంత్రణను మెరుగుపరుస్తుందని,రోజువారీ యోగా రోగనిరోధక శక్తి మరియు శక్తిని పెంచుతుంది అన్నారు. ఉపాధ్యాయులు సింహాచలం, పాఠశాల సిబ్బంది,విద్యార్థులతో పాటు స్థానిక బీజేపీ పట్టణ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సరిత, ప్రధాన కార్యదర్శి అఖిల్, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు చరిత్రలోనే అతిపెద్ద యోగా డే వేడుకలు

**అంగరంగ వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**
**హాజరైన వేలాదిమంది విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు**
**రెండు గంటల పాటు నిర్విరామంగా యోగా విన్యాసాలు.**
**యోగా విశిష్టతను తెలిపేలా యోగా భంగిమలు.**
**సమాజం నుండి డ్రగ్స్ ను వెలివేయాలి: ఎమ్మెల్యే**

**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పటాన్ చెరు చరిత్రలోనే మొట్ట మొదటిసారి వేలాదిమందితో కలిసి సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6:30 నుండి 09:00 గంటల వరకు పతాంజలి యోగ సమితి శిక్షకుల సౌజన్యంతో రెండున్నర గంటల పాటు వివిధ రకాల యోగా భంగిమలు ప్రదర్శిస్తూ.. ప్రతి ఒక్కరిని భాగస్వాములు అయ్యేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ ప్రాముఖ్యతను తమ ఆసనాల ద్వారా వివరిస్తూ సంపూర్ణమైన ఆరోగ్య జీవనశైలికి యోగ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనిషి తన ఆరోగ్యం పై దృష్టి పెట్టకపోవడం మూలంగా మానసిక, శారీరక సమస్యలతో నిరంతరం బాధపడుతూ అనారోగ్యకరమైన జీవితాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రజలకు యోగ ప్రాముఖ్యతను తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో.. మైత్రి మైదానంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మనిషి నిత్యం ఎదుర్కొనే మానసిక, ఆరోగ్య సమస్యలకు సర్వరోగ నివారిని యోగ అని అన్నారు. యోగాకు కులం మతం ప్రాంతం జాతి లేదని, ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగమని తెలిపారు. యావత్తు ప్రపంచానికి భారతదేశం అందించిన మహోన్నత సాధనం యోగ అని అన్నారు. ఈ సందర్భంగా పటాన్ చెరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలను ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. విద్యార్థి దశనుండే మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్ఫలితాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై

















ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ కల్చర్ ఎక్కువగా కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

**తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్**

తొలిమలి దశ తెలంగాణ పోరాటంలో కీలకపాత్ర పోషించడంతోపాటు.. ప్రత్యేక తెలంగాణ సాధనకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమాల్లో పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, భారత్ స్వాభిమాన్ అధ్యక్షులు శ్రీధర్ రావు, పతంజలి యోగాసమితి రాష్ట్ర అధ్యక్షులు పస్పరి శివుడు, యోగ గురువు శివకుమార్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప మహనీయుడు జయశంకర్


### తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ



**కూకట్‌పల్లి, జూన్ 21 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా స్వరాష్ట్ర సాధన కోసం తన చివరి శ్వాస వరకు పోరాడిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ అంజయ్య నగర్ చౌరస్తా లో ఉన్నటువంటి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర బీసీ వికాస్ సమితి అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు చిలక ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ హాజరై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తోట సత్యనారాయణ, డోలక్ నర్సింగ్ రావు, అశోక్ చారి, పండిత్ రావు, దేవేందర్, స్వరూప, పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు

**అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీధర్ రెడ్డి, సుందర్, కోశాధికారిగా మల్లేష్ ఎన్నిక**
**జర్నలిజం విలువలు పెంపొందిద్దాం టీయూడబ్ల్యూజే - ఐజేయూ జిల్లా అధ్యక్షులు బాల్ రాజు గౌడ్**






**మేడిపల్లి, నవభూమి, జూన్ 21:** మారిన పరిస్థితులకు అనుగుణంగా జర్నలిజం విలువలను పెంపొందించేందుకు జర్నలిస్టులు సమన్వయంతో ముందుకు సాగాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమిది బాల్ రాజు గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికల సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డీ.వెంకట్రాం రెడ్డి తో పాటు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సమాజిక మాధ్యమాలు విపరీతంగా పెరిగిన దృష్ట్యా జర్నలిస్టులుగా మన కర్తవ్యాలను నిస్సందేహంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళేలా మన పాత్ర ఉండాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా ముందుకు సాగాలని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జర్నలిస్టులుగా మన వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికలకు సమన్వయ కర్తలుగా వీఎస్ఎన్ రెడ్డి, కల్వూరి ఎల్లయ్యలు వ్యవహరించగా . నూతన కమిటీకి అధ్యక్షుడిగా చిర్ర శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వడ్డెమాను సుందర్, కోశాధికారిగా మరాటి మల్లేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోశాధికారి ఎన్.రాములు యాదవ్, మాజీ కో ఆర్డినేటర్ నీరుడు అంజన్ కుమార్, కార్యవర్గ సభ్యులు భీతోజు భాస్కర చారి మేడిపల్లి మండల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు రైతుబంధు ఇవ్వాలి

## మాజీ మంత్రి హరీశ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మహాధర్నా

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి**

అర్హులైన రైతులకు రైతు బంధు ఇవ్వాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. శనివారం జిన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుబంధు నిధుల కోసం రైతుల మహా ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలో నాలుగు మండలాలకు సంబంధించి రెండు లక్షల ఎకరాలకు రైతుబంధును ప్రభుత్వం ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బూటక మాటలు చెప్పి పదికి పదిహేను వేలు ఇస్తామని మోసపూరిత వాగ్దానం చేసి తీరాచూస్తే రైతుబంధును ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అప్పట్లో కెసిఆర్ హయాంలో రైతులకు వరినాట్ల సమయంలోనే రైతుబంధును ఇస్తే నేడు ఓట్ల సమయంలో ఇచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగుతుందన్నారు. నాడు రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంతవరకు దాని ఊసే లేదని గుర్తు చేశారు. రైతు చనిపోతే పది రోజుల్లో వారి కుటుంబానికి రైతు భీమా ద్వారా పది లక్షల రూపాయలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. దేవుళ్ళపై ఒట్టు పెట్టి మాట తప్పిన ఘనత ఎగవేతల రాయుడు రేవంత్ దే అన్నారు. లగచర్ల రైతుల భూముల హక్కులకై పోరాటం చేస్తే వారి చేతులకు బేడీలను వేసిన ఘనత ఎగవేతల రేవంత్ కి దక్కిందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతులకు బేడీలు వేసి రాష్ట్ర పరువును బజారులో వేసిన ఘనత రేవంత్ దేనని, ఫీజు రీయంబర్స్ మెంట్, కరెంటు కోతలు, తులం బంగారం, మహిళలకు రూ.2500, వృద్ధులకు 4000 పింఛన్, ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని కోతలే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. హైడ్రా పేరుతో రాష్ట్రంలో అలజడి సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నేలకూల్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆనాడు ప్రతి గ్రామానికి వైకుంఠ దామాలు, పల్లె ప్రకృతి వనాలు, గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లను ఇచ్చిన ఘనత కెసిఆర్ దని గుర్తు చేశారు. నేడు ఇచ్చిన ట్రాక్టర్ కు డీజిల్ పోయలేని స్థితిలో గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయని, దీనికి కారణం రేవంత్ అసమర్థ పాలన అని అన్నారు. పాలన చేతకాక ప్రతిపక్షాలపై తన అక్కసును తీర్చుకోవడం సరైన పద్ధతి కాదని గుర్తు చేశారు. ప్రతిపక్షాలపై తప్పులను ఎత్తిచూపడం తప్ప మరొకటి లేదన్నారు . పటాన్ చెరు నియోజకవర్గం రైతులకు రైతుబంధును ఇచ్చేవరకు పోరాటం చేస్తామని, ఇది ఆరంభం మాత్రమేనని లేనియెడల కలెక్టరేట్, ఓఆర్ఆర్ ను దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. పోరాటం తమకేమీ కొత్త కాదని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తట్టుకునే దమ్ము ధైర్యం తమకు ఉందన్నారు. రేవంత్ పాలనలో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నిస్తున్న పాడి కౌశిక్ రెడ్డి ని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే చింత లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్ రావు, ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్ చెరు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మెట్టు కుమార్ యాదవ్, కొలన్ బాల్ రెడ్డి,చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్, , సోమిరెడ్డి, అంజయ్య యాదవ్, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, ప్రకాశం చారి, ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.













# యోగాను ప్రతిరోజూ జీవితంలో భాగం చేసుకోవాలి

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్‌పల్లి, జూన్ 21, (నవభూమి ప్రతినిధి) :** యోగాను ప్రతిరోజూ జీవితంలో భాగంగా చేసుకుంటే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం శిల్పా బృందావనం కాలనీలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావుపాల్గొని మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు యువతలో ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని ఆకాంక్షించారు. గురూజీ పోతినేని రామ మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు డా. రంగా రావు, నాగేశ్వర్ రావు, ప్రసాద్, వేణు, సుదర్శన్, హనుమ ప్రసాద్, పోతినేని రాజు, శ్రీదేవి, రమాదేవి, కవిత, రాధ, శివగామి తదితరులు పాల్గొన్నారు.





# ఆచార్య జయశంకర్ సార్ చూపిన మార్గం చిరస్మరణీయం: డా. సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి, జూన్ 21, (నవభూమి ప్రతినిధి) :** ఆచార్య జయశంకర్ సార్ చూపిన మార్గం, ఉద్యమ పాఠాలు, చైతన్యం యావత్తు తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయమని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంత కర్త, స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ లోని ఆంజనేయ నగర్ చౌరస్తాలో బీసీ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ...చీకట్లు కమ్మిన తెలంగాణాలో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రజ్వలింప చేసిన జ్వాల, ఆసమానతల సమాఖ్య రాష్టం నుంచి తెలంగాణకు న్యాయం కోసం కొట్లాడిన గొంతు, ఐదు దశాబ్దాలుగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మార్గ దర్శనం చేసిన ధ్రువతార, సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి అని కొనియాడారు. తెలంగాణ కోసం రాజకీయ పక్రియ అనివార్యమని ప్రగాడంగా విశ్వసించారు. కానీ దాని ద్వారానే ప్రత్యేక తెలంగాణ సాధ్యం కాదని జీవితమంతా బోధించారు. తెలంగాణ భావజాలాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసారు. మా వనరులు మాకున్నాయి, మా వనరులపై మాకు అధికారం కావాలి, యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలి, మా తెలంగాణ మాగ్గావాలి అంటూ పోరాటం, అవగాహనా, రాజకీయ పక్రియ .. ఈ మూడు ఏకకాలంలో జరగాలని, ఆ దిశగా నిత్యం తెలంగాణ ప్రజల్లో చైతన్య దివిటీని వెలిగించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తెలంగాణ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ తూము వినయ్ కుమార్, టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు సప్పిడి భాస్కర్, బిసి ఐక్యవేదిక నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు